ఇంకా నయం :

# అసలు కిటుకు

★

కె. వి. సూర్యనారాయణ

"విూకెంత చెప్పినా చీమకుట్టినట్టయినా లేదేమండీ?"

"ఒహోహో! ఈ మధ్యేగా తేలు కుట్టింది. మళ్లీ చీమకూడా కుట్టాలా?"

"అది కాదండి. నా....సంగతి చూసారుకాదు గదా?"

"మొన్నేకదా కావాలంటే దండకడియం చేయించా! మళ్ళీనా? ఏం పాతులున్నాయేమిటి? మయ్యా గొయ్యా కాకుండావుంది సంసారం?"

"అదేమిటండీ? మిమ్మల్నేమో చేయించమన్నట్టు కొట్టొస్తారు. మీరేం చేయించలేదన్నానా? నా....సంగతండీ!"

"చంపుతున్నావు. మళ్లా సిస్తులొచ్చాక కొంటానన్నాగా కొమ్మలచీర. ఈలోగా అంతహడావుడా?"

"నా మొఖంలా వుంది?"

"ఏమిటి నన్నిల్లా కాల్చుక తింటావు అసలు సంగతి చెప్పక."

"నా నోటెమ్మంట చెప్పించాలాండీ!"

"అంత మెదడుంటే యిల్లా కూర్చొనేవాడనా?"

"నా.... పేరు"........

"ఓహో! అదా! నూకమ్మ మార్చమంటావా?"

"ఊఁ"

"బాగానేవుంది నీకునచ్చినది పెట్టుకో. యిప్పుడందరూ మార్చుకుంటున్నారుగా?"

"ఏదో మీరే చెప్పండి! ఈ పేరేమిటి అమ్మవారి పేరులా?"

"అమ్మవారిపేరు, మంచిపేరు చూసిపెట్టాడు మీ నాన్న!"

"చాల్లెద్దురూ వేళాకోళాలు మీరూనూ!"

"అమ్మవారి వర్గంలో పోలేరమ్మా, మారమ్మ, మరిడమ్మ, పల్లమ్మ వగైరా, పేర్లున్నాయి, అవి చూసుకో!"

"అబ్బబ్బ! రామేశ్వరం వెళ్ళినా శనేశ్వరం తప్పదుట. నూకమ్మ మార్చుకొని యింకో మెంటామ్మా."

"లేకపోతే! నీ యిష్టంవచ్చింది పెట్టుకో?"

"మన యిష్టంవచ్చింది అనండి! అబ్బబ్బ! మంచిపేరు చెప్పండి?"

"లీలాచెట్నీను! కమలాకోట్నీను."

"నోరు పట్టదండి. తేలికవి చెప్పండి."

"కనన్‌బాల, కాంచనమాలా!"

"సంసార్ల పేర్లు చెప్పాదురూ బాబూ!"

"నాకింక గుర్తురావటంలేదు!"

"అదేమిటండీ! అంతమంది ఆడపిల్లలమీద అజమాయిషీ చేస్తారు."

"మొగుడనేవాడు భార్యను ఏ విధంగా భరించాలో దుర్భరంగా వుంది, ఆలోచన్లు అప్పూపుచ్చుకోవాలి, మెదడికి విశ్రాంతికాదు మూలుగుమోతుతనం హెచ్చు! ప్రపంచంలో ఆడాళ్ళకి పేర్లు లేవు!....ఆఁ లేకేం సుబ్బమ్మ—పుల్లమ్మ-లచ్చమ్మ....సూరి-వీరీ...."

"ఆపండి స్వామీ! నా కుపకరించే పేర్లేమీ కావు;"

"అయితే నేనొక్క పేరు చెప్పనింక. స్వాతంత్ర్యం, స్వరాజ్యం వచ్చినా లోపాయికారీలు మొగాడికి ఆడదానిదగ్గర స్వేచ్ఛ రాలేదు."

"మీకో నమస్కారం! ఒక్క డజను పేర్లు చెప్పండి. దాన్లో ఒక్కటి తప్పకుండా పెట్టుకుంటా!"

"బుట్టలో ఆడాళ్ళ పేర్లు అవుటాఫ్‌స్టాకు. డ్రాయరుమీద కన్యాశుల్కం కనిపించింది 1. బుచ్చమ్మ 2. మంజువాణి?...."

"ఆగండి! ఆగండి! ఈ పేర్లు ఆపండిబాబూ! 12 యిల్లాంటివే యుంటాయేమో!"

"నన్ను చంపకపోతే పతివ్రతలపేర్లు పెట్టుకోకూడదు."

"లక్షమంది పెట్టుకున్నారు, అందర్లాగే నేమిటి?"

"జమీందారీ వూడుతుందిలే!"

"దాని గొడవ ఎవరెత్తారండి! పుట్టినవాళ్ళందరూ పోయారు గనక మా నాన్నగారు నాకు




శ్వాసానికి ఊపిరితిత్తుల వ్యాధులకు పురోహిత్ వారి శ్వాసహరి వాడాలని వైద్యులు చెప్పుతారు. ఇతర మందులచే ఉబ్బస వ్యాధి త్వరగా కుదర్చవచ్చుననుట అబద్ధము. అవి వ్యాధిని నిర్మూలించక లక్షణాలను అణచిపెట్టి మరింత జాస్తి అగునట్టు చేస్తాయి.

పురోహిత్ వారి శ్వాసహరి శాశ్వతంగా వ్యాధిని కుదుర్చును. మీరు సుఖంగా నిద్రపోతారు. సుఖంగా భోజనం చేస్తారు. బాగా అరిగించుకుంటూరు. క్రమముగా ఆరోగ్యం బాగుపడుతుంది. మీ ఊపిరితిత్తులు బలపడును. ఉబ్బసం శాశ్వతంగా తగ్గిపోతుంది.

రు. 2-6-0, 5-12-0, 10-0-0 ల ధరలలో, 2, 6, 12 ఔన్సుల సీసాలు లభ్యమగును. కావలసినవారు

ఇంగ్లీషులో జాబులు వ్రాయాలి.


తయారుచేయువారు :

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ,

కొల్హాపూర్.

స్టాకిస్టు: మెసర్సు అప్పా & కో.,

కెమిస్ట్సు, చైనాబజార్, మద్రాసు.





అమ్మవారి పేరు పెట్టారుగాని లేకపోతే చక్కటి పేరు పెటేవారు."

"అయ్యో! ఆ కిటుకుంటే పేరు మారిస్తే అమ్మవారికి కోపమొస్తుంది. ఇంకా నయం! ఆ పేరు మార్చేవు! మళ్లీ ఎంత బాధ పడేవాళ్ళమో! చెప్పావు!-లేకపోతే కొంపములిగిపోను. ఆ పేరు మార్చకు...."

"నా ఖర్మం..........అందరూ మార్చుకుంటుంటే....ఈ సంగతెందుకు చెప్పాలో-చీమలు జెర్రెలు పాకినట్టుంది పేరూ."

"నూకాలమ్మ! చల్లనితల్లి! చలివిడిపానకాలిస్తా నను. లేకపోతే ఆగ్రహిస్తుంది!"

(అసలు కిటుకు ఆవిడ పేరవున్న దస్తావేజు లన్నిటిలో పేరు మార్పించాలి)

---

# ఉపదేశాలు:

★

ప్రపంచము ఒక అద్దం. నీవు నవ్వితే అదీ నవ్వుతుంది. నీవు కోపగిస్తే అదీ కోపగిస్తుంది!

నిజమును ప్రేమించెడివాడు, అన్నిటినీ ప్రేమించగలడు.

గొప్ప గురువు ప్రపంచము. గొప్ప పుస్తకము ప్రకృతి. గొప్ప స్నేహితుడు భగవంతుడు.

తెలివయినవాడెపుడూ విద్యార్థే! అతడు సదా ఏదో వొక విద్య నేర్చుకుంటూనేవుంటాడు.

ఈ ప్రపంచము, అనుభవముయొక్క పాఠశాల పాఠాలను నెమ్మదితోను, శాంతముతోను నేర్చుకో!

ప్రపంచములో నివసించు కాని, లోకులకు దూరంగా వుండు!

ఆలోచన, అజ్ఞానపు తెరను చించుతుంది! విజ్ఞాన సంపాదనకు దారితీస్తుంది!

శాశ్వతజ్ఞానాన్ని, నీవు కోరేటట్లయితే, నిన్ను నీవు తెలుసుకో!

—చల్లా సత్యనారాయణశర్మ